ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 358 బుధవారం 25-12-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

- తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డిది కీలక భూమిక
- యాదవరెడ్డి పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్24:** ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తెరవెనక రాజకీయం నడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై తెర వెనక జరిగిన కీలక విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు. ముల్కీ, నాన్ ముల్కీ నుంచి 2014 తెలంగాణ ఉద్యమం వరకు చరిత్ర తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని పుస్తక రూపంలో తేవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. యుద్ధం వద్దు – శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని హైదరాబాద్ రవింద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ దైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు.మణిపూర్ లో అంతర్యుద్ధం జరుగుతోందని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటున్నాయని అన్నారు. ఖనిజ సంపద దోచుకునేందుకే రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. ఈ రెండు అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అన్నారు.భారత దేశం లో జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో కూడా శాంతి నెలకొల్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత ప్రభుత్వం తెలంగాణలో కొన్ని డిఫెన్స్ సంబంధించిన పరిశ్రమలకు అనుమతి ఇచ్చారని అన్నారు. సోషలిస్టు విదానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. యాదవరెడ్డి ఏనాడూ ఏ విషయాన్ని చెప్పుకోలేదని అన్నారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్దాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

## చెరువుల పూర్వ పరిస్థితిపై పరిశీలన

- శాటిలైట్ చిత్రాల్లో వివరాల సేకరణ
- త్వరలో అందుబాటులోకి ఎఫ్‌టీఎల్ వివరాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్24:** హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శాటిలైట్ ఛాయా చిత్రాలను కూడా సేకరిస్తున్నారు. గతంలో తీసిన చిత్రాల్లో ఉన్న చెరువుల ఆనవాల్లను పరిశీలించారు. నేరుగా ఆయన అధికారులతో చర్చించారు. ఇదే క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోనిర్వహించిన ఫోన్–ఇన్ కార్యక్రమంలో ఆయన ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించిన వివరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్ల వివరాలు తెలుసుకునే విధంగా అవకాశం కల్పిస్తామన్నారు. 'హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయి. ఏర్పాటు తర్వాత జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతాం. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చం. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం. అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలుంటాయన్నారు. అనధికార నిర్మాణాలు ఎప్పటికైనా ప్రమాదమే. సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత కూడా అక్రమ నిర్మాణాలు కూల్చారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు 27 చోట్ల కూల్చివేతలు చేపట్టాం. ఇప్పుడు స్థలాలు కొనేవారు అన్నీ చెక్ చేసుకుంటున్నారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పనికాదు. 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం. పార్కుల కబ్జాలపై వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో పార్కులు కాపాడాం. ఓఆర్ఆర్ లోపలే హైడ్రా పరిధి ఉంది. జీఎస్ఐ, ఎన్ఆర్ఎస్సీ సహకారం కూడా తీసుకుంటున్నాం. చెరువులకు సంబంధించిన వివరాలు త్వరలో అందుబాటులోకి తెస్తాం అని రంగనాథ్ వెల్లడించారు.

## ముగిసిన అల్లు అర్జున్ విచారణ

- తండ్రి అరవింద్‌తోకలసి హాజరు
- అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు
- మళ్లీ పిలిస్తే అందుబాటులో ఉండాలన్న పోలీసులు



**హైదరాబాద్,డిసెంబర్24 :** చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కీసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు. ఇదిలాఉండగా.. అల్లు అర్జున్‌కు కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసులు కోరనున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో బెయిల్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. కాగా, విచారణ అనంతరం అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్ నుంచి జూబ్లీహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఎస్కార్ట్ వాహనంతో చిక్కడపల్లి పీఎస్ నుంచి తన ఇంటికి వెళ్లారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి.

## బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

- డిసెంబర్ 26, 27 తేదీల్లో నిర్వహణ
- నవ్ సత్యాగ్రహ బైఠక్ అని నామకరణం
- మహాత్ముడు తొలిసారి బెలగావి నుంచే బాధ్యతలు
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడి

**న్యూఢిల్లీ,డిసెంబర్24:** జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేదికపై ఈ సారి సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడించారు. డిసెంబర్ 26, 27 తేదీల్లో కర్ణాటకలోని బెలగావి వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాలు బెలగావిలో జరగనున్నాయని తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేసీ వేణుగోపాల్ విలేకర్లతో మాట్లాడుతూ.. సమావేశాలను నవ్ సత్యాగ్రహ బైఠక్ అని పిలుస్తున్నామని పేర్కొన్నారు. ఇక డిసెంబర్ 27వ తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఆయన వివరించారు. ఇక 27వ తేదిన మధ్యాహ్నం 2.30 గంటలకు మహాత్మాగాంధీ నగర్‌లో ఈ సీడబ్ల్యూసీ సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరుకానున్నారని తెలిపారు. 1924, డిసెంబర్ 26వ తేదీన మహాత్మా గాంధీ నేతృత్వంలో కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వంద ఏళ్ళ అనంతరం అదే స్ఫూర్తితో ఈ సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖలతోపాటు దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చించనున్నారు.

అలాగా ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకొంది. దీంతో భవిష్యత్తులో పార్టీ అనుసరించవలసిన వ్యూహంపై చర్చించనున్నారు. అధికార ఎన్డీయేను ఎలా ఎదుర్కోవాలి... రానున్న ఢిల్లీ అసెంబ్లీలో ఒంటరిగా బరిలో దిగుతోన్న వేళ.. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై ఈ సందర్భంగా పార్టీ నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది.

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్ధిదారుల పేర్లు నమోదు - గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్24:** కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరే షన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బం దితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక పక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## నేడు మధ్యప్రదేశ్‌లో మోడీ పర్యటన

- కెన్–బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన
- ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడి



**భోపాల్,డిసెంబర్24:** ప్రధాని మోదీ బుధవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 25న కెన్–బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాల్లోని దాదాపు 44 లక్షల మందికి, ఉత్తరప్రదేశ్‌లోని 21 లక్షల మందికి తాగునీరు అందనుంది. దీనికి రూ. 44,605 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. నదుల అనుసంధానానికి మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కలను సాకారం చేసేందుకు ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్–బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుందని వెల్లడించారు.ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చెంది కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కరువు పీడిత బుందేల్‌ఖండ్ ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని సీఎం చెప్పారు.

# గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలి

- డబల్ బెడ్ రూమ్ కేటాయింపులపై హైకోర్టులో పూనెం ప్రదీప్ కుమార్ ఫిర్యాదు
- నిబంధనలు పాటించలేదన్న హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి - సోమవారం ముగిసిన వాదనలు
- ఇష్టం వచ్చిన కేటాయింపులు చెల్లవు - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి





**తొలి సమయం, హైదరాబాద్, డిసెంబర్ 24**
భద్రాచలం పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులపై సోమవారం ఉదయం హైకోర్టులో వాదనలు జరిగాయి. ప్రముఖ సీనియర్ హైకోర్టు న్యాయవాది పివి కృష్ణమాచారి తన వాదనలు వినిపించారు. గతంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఆ లిస్టును కాదని మళ్లీ కొత్తగా లిస్టు తయారుచేసి గ్రామసభ నిర్వహించకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇది చట్ట విరుద్ధమని, దీనివలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వాదనలు విన్న న్యాయమూర్తి డబుల్ బెడ్ రూమ్ పథకంలో లబ్ధిదారులను పిసా చట్టం ప్రకారం గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలని అందులో రిట్ పిటిషనర్లకు కూడా అవకాశం కల్పించాలని ప్రభుత్వాధికారులు జిల్లా కలెక్టర్, తహాసిల్దార్, గ్రామపంచాయతీ అధికారులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం పట్టణంలో రెండవ విడతగా ప్రభుత్వం 250 ఇండ్లు కేటాయించగా 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం పూర్తయింది. అందుకుగాను 2023 వ సంవత్సరంలో లబ్ధిదారులనుండి దరఖాస్తులు స్వీకరించి భద్రాచలం తహాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పలుమార్లు విచారణ చేసి 150 మంది లబ్ధిదారులను ఫైనల్ లిస్ట్ తయారుచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారికి నివేదించడం జరిగింది. తహసిల్దార్ భద్రాచలం ప్రొసీడింగ్స్ %=జ అశీ. జ/124/2023. ణ% 05-06-2023 ను అమలు చేయకపోవడం ద్వారా తమకు అన్యాయం జరిగిందంటూ రిట్ పిటిషనర్స్ పూనెం ప్రదీప్ కుమార్, బచ్చల మల్లేశ్వరరావు, పాతులూరి కవిత, పసుపులేటి చాముండేశ్వరి, సున్నం మంజుల ఇంకా 145 మంది లబ్ధిదారులను కలిపి ఎంపిక చేసినప్పటికీ వారికి ఇండ్లు కేటాయించకుండా సుమారు సంవత్సరనర రోజుల నుండి ఎప్పటికప్పుడు మీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మీకు ఇస్తామని చెబుతూ రాజకీయ ఒత్తిడిల వలన మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వలేదు. రాజకీయ స్వార్థంతో మరల కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి రహస్యంగా వారికి ఇండ్లను అప్పజెప్పే పనిలో అధికారులు ప్రయత్నిస్తుండగా సదరు రిట్ పిటిషన్ దారులు పూనెం ప్రదీప్ కుమార్ ఇతరులు హైకోర్టును ఆశ్రయించి %బ్రొ చీశీ% 35983/2024 ను దాఖలు చేయగా తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి బెంచ్ ముందు విచారణకు రావడం జరిగింది. న్యాయమూర్తి పిటిషనర్ల వాదనతో పాటు ప్రభుత్వ తరపు గవర్నమెంట్ ప్లీడర్ (జిపి రెవిన్యూ) వాదనలు విని మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మరో కారణంతో గ్రామ సభ నిర్వహించకుండా మరల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, పిసా గ్రామ సభ నిర్వహించి గ్రామసభ మెజార్టీ తీర్మానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని, చట్ట పరిధిలో చేయాల్సిన పనిని ఇష్టం వచ్చినట్లు చేయడం కుదరదని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది మాట్లాడుతూ (జిపి రెవెన్యూ) గోదావరి వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలపగా దానికి న్యాయమూర్తి స్పందిస్తూ గత సంవత్సరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు వీరికి ఎలా ఇస్తారని ఆయన అన్నారు. దానికి దీనికి సంబంధం లేదని తెలిపారు. పిటిషనర్లు తమ అభ్యర్థనను గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు సమర్పించాలని, పిటిషనర్ల అభ్యర్థనను పరిగణలోనికి తీసుకొని పరిశీలించి మూడు నెలల లోపు తగిన కేటాయింపులు చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి తెలిపారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

- మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత - విచారణ జనవరి 7కు వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్24:** బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

# ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

## సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,డిసెంబర్24** ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల ప్రక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడించింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.


# చదువుకున్న మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

- గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం
- వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు అవకాశం
- గృహిణులుగా మిగిలి పోకుండా మహిళలకు ఉపాధి అవకాశాలు - సమీక్షలో చంద్రబాబు కీలక నిర్ణయం



**అమరావతి,డిసెంబర్24:** గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది. కో వర్కింగ్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణులుగా మిగిలిపోకూడదని, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని.. వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశరచారు.

## చర్లలో అరుదైన మందార పువ్వు



**తొలి సమయం, చర్ల, డిసెంబర్ 24**
చర్ల మండలం విజయకాలనీ గ్రామం లోని తోటమల్ల శ్రీహరి ఇంట్లో ముద్ద మందారం చెట్టుకు అరుదయిన మందార పువ్వు పూసింది. శాస్త్రవేత్త ల అభిప్రాయం ప్రకారం ఇటువంటి పూలు చాలా అరుదుగా పుస్తుంటాయని, ప్రకృతి లో జరిగే మార్పుల వల్ల ఇలా పూస్తయ్యని తెలిపారు.

## రాహుల్ విజ్ఞాన్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**తొలి సమయం, చర్ల, డిసెంబర్ 24**









చర్ల మండలంలో గల రాహుల్ విద్యాలయం లో మంగళవారం ప్రీ ప్రైమరీ విద్యార్థుల చే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగింది. పిల్లలు దేవదూతలు గా శాంతాక్లాజ్ వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వర్మ రాజు, మీసాల మాధురి, మౌనిక, ఐ శ్రావణి, లావణ్య, బి . శ్రావణి లు పాల్గొన్నారు.

## సిపిఐ ఏంఎల్ ప్రజాపంథా పార్టీకి కొండచరణ్ రాజీనామా

**తొలి సమయం, కరీంనగర్, డిసెంబర్ 24:**
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద పార్టీ చర్ల మండల కార్యదర్శి తన బాధ్యతలకు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పత్రికా ప్రకట నలో తెలిపారు.పనిచేసే వారికి కాకుండా ఏ మాత్రం పనిలో లేనటు వంటి పనిచేయు నటువంటి వారికి పై నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వడమే కారణమని అన్నారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నచోట ఒక్క క్షణము కూడా ఉండవలసిన అవసరం మాకు లేదని తెలిపారు.ఇన్ని రోజులు పార్టీలో పని చేసే సందర్భంలో సహకరించిన ప్రజలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు.



## రైతు సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**తొలి సమయం, కరీంనగర్, డిసెంబర్ 24:**
రైతు సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని బిసి, సంక్షేమ, రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంత్రి మాట్లా డుతూ శాసనసభలో రైతు బంధు పై చర్చించడం జరిగిందని,సబ్ కమిటీ నిర్ణయం కూడా చేసినట్టు,రైతు బంధు నిధులు విడుదల ఐతాయని,రైతులు పంటలు పండించుకోవడానికి, నీటి విడుదల కూడా చేయనున్నట్లు,రైతు బాగుం టేనే దేశం బాగుంటుందని,రైతేడ్చిన రాజ్యం ఎద్దేడ్చిన ఎవుసం మంచిదికాదని, రైతుల కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు ఇక్కడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్,మిట్టపల్లి కిష్టయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజ్ కుమార్, యాదగిరి, బొమ్మగాని రాజు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్

**సోషల్ మీడియా ప్రచారాలను కొట్టేసిన ట్రాఫిక్ పోలీసులు**

**హైదరాబాద్,డిసెంబర్24:** పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్ అంటూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న మేసేజ్‌లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. ఆ మేసేజ్ లు నకిలీవని, సిటిజన్లు ఎవరూ నమ్మొద్దు.. వాటిని షేర్ చేయొద్దని స్పష్టం చేశారు. ఫేక్ మేసేజ్ లో హైదరాబాద్ లో పెండింగ్ లో ఉన్న వెహికల్ చలాన్లపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు రాసి ఉంది.. బైక్ లపై 80 శాతం తగ్గింపు, కార్లపై 60 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఈ ఆఫర్ డిసెంబర్ 26 నుంచి 2025 జనవరి 10 వరకు చెల్లుబాటు అవుతుందని తప్పుడు ప్రచారం సాగుతోంది. దీనిపై ట్రాఫిక్ పోలీసులు స్పందిస్తూ ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్ట్ డిపార్ట్ మెంట్ నుంచి వచ్చింది కాదని.తప్పుడు ప్రచారం.. ఎవరూ నమ్మొద్దు అని ట్వీట్ లో స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ డిపార్టుమెంట్ వాహనదారులకు డిస్కౌంట్ ఆఫర్లను అందించింది. 2023 డిసెంబర్ లో ప్రకటించి 2024 ఫిబ్రవరి 15న ఆఫర్ ను ముగించింది. అదే విధంగా 2022 మార్చిలో కూడా ప్రకటించింది. 2022 మార్చి 31 నుంచి ఏప్రిల్14 వరకు ఈ ట్రాఫిక్ చలాన్ ఆఫర్ ను అందించబడింది. ఇలాంటి ఫేక్ న్యూస్ ఎవరూ నమ్మొద్దు.. షేర్ చేయొద్దు.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

## ప్రజావాణిలో మొత్తం 370 దరఖాస్తులు

**తొలి సమయం, హైదరాబాద్,డిసెంబర్24:**
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 370 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 107, విద్యుత్ శాఖ కు సంబంధించి 80, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 65, ప్రవాసి ప్రజావాణి సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 114 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 24**

తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు, పెద్దవంగర మండలాలు మరియు, తొర్రూరు పట్టణానికి సంబందించిన 46 మంది బాధితులకు మంజూరైన 15,13,000 రూ సీఎం సహాయనిది చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు,విశేషంగా కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందనిఅన్నారు., సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశా కిరణంగా ఉంటుందన్నారు.ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేకమై నదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, మంగళపల్లి,రామచంద్రయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ మరియు మండల అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు, సోమా రాజశేఖర్ వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, దొంగరి రేవతి శంకర్ డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఫిబ్రవరి లో ఆదివాసీ పతివర్తనా యాత్ర

### తుడుం దెబ్బ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గా వట్టం ఉపేందర్ /ప్రధాన కార్యదర్శిగా కబ్బాక శ్రావణ కుమార్ ఎన్నిక





**తొలి సమయం మహబూబాబాద్,డిసెంబర్ 24**

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 9 వ రాష్ట్ర మహాసభలు రెండవ రోజు లో భాగం గా ఏటూరు నాగారం లోని గిరిజన భవన్ లో తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గా వట్టం ఉపేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కబ్బాక శ్రావణ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గా గుంపిడి వేంకటేశ్వర్లు, కొమురం ప్రభాకర్, గంజి రాజన్న, మల్లెల రాము, కోరం శేషయ్య, ధనసరి రామ్మూర్తి, వట్టం కన్నయ్య, రాష్ట్ర కార్యదర్శులు గా పుణెమ్ బాలకృష్ణ,చింత కృష్ణ, వర్ష శ్రీనివాస్, బుర్క యాదగిరి, గంట సత్యం, రామినేని సురేందర్, ప్రచార కార్యదర్శులుగా గొంది నాగేష్, పూనేం శ్రీనివాస్, బచ్చల ఎర్రయ్య, పాయం జానకి రమణ, మడకం చిట్టిబాబు, కోశాధికారి గా అరెం నారాయణ, సాంస్కృతి కార్యదర్శి గా అరె దుబ్బ రాజు,ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిడం జంగుదేవ్, ప్రధాన కార్యదర్శి గా యాప అశోక్,ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గా మైపతి వీనారని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కొమురం లక్ష్మీ కాంత లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏక గ్రీవం గా చేసిన కొన్ని తీర్మానాలు చేయడం జరిగిందని, ఎస్టీ వర్గీకరణ కోసం ఆదివాసీ పరివర్తన యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి లో నిర్వహించటం జరుగుతుందని, ఏజెన్సీ చట్టాలు, హక్కులు అమలు పై శిక్షణ తరగతులు మార్చిలో నిర్వాయించడం జరుగుతుందని, ఎస్టీ వర్గీకరణ చేయాలని కోరుతూ వరంగల్ లో ఏప్రిల్ నెల లో భారీ బహిరంగసభ నిర్వభించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రం ఐదవ షెడ్యూల్ ప్రాంతం లో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న అసైన్డ్, అటవీ భూములకు ఎంజాయ్మెంట్ సర్వే చేసి పట్టాలు ఇవ్వాలి అని తీర్మానించడం జరిగిందన్నారు.తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ యాసం రాజు, ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వట్టం జనార్ధన్, చందా మహేష్, మహబూబాద్ అధ్యక్ష కార్యదర్శులు సువర్ణపాక వెంకట రత్నం, చీమల శివకుమార్, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు దుగ్గారపు వీరభద్రం, చింత వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నాని పిటిషన్‌పై హైకోర్టు అభ్యంతరం






**అమరావతి, డిసెంబర్ 24:** గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని , ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్ట్‌లో మంగళవారం విచారణ జరిగింది. విచారణకు హాజరుకావాలంటూ మచిలీపట్నం పోలీసులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పేర్నినాని, ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. అయితే ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని న్యాయమూర్తి గుర్తుచేశారు. గడువు ముగిసిన నేపథ్యంలో పిటిషన్ విచారణపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని, తిరిగి పోలీసులు నోటీసులు ఇస్తే కోర్టును ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని న్యాయస్థానాన్ని న్యాయవాదులు అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అంగీకారం తెలిపారు. మచిలీపట్నంలో వైసీపీ నేత పేర్నినాని సతీమణి జయసుధ మచిలీపట్నంలోని తన గోడౌన్‌ను పౌరసరఫరాలశాఖకు లీజుకిచ్చారు. అయితే ఇందులో నిల్వ చేసిన రేషన్ బియ్యం మాయం అయ్యాయని పేర్కొంటూ చింతం కోటిరెడ్డి అనే అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ బెయిల్ పిటీషన్ మరోసారి వాయిదా పడింది. పీపీ సెలవులో ఉండటంతో మరోసారి బెయిల్ పిటీషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. ఈరోజు ప్రాసిక్యూషన్ తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సెలవు పెట్టారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరుకాకపోవటంతో పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. అలాగే కౌంటర్ దాఖలు విషయంలో పోలీసుల తీరుపై కూడా జడ్జి అసహనం వ్యక్తం చేశారు.పేర్నినాని సతీమణి జయసుధ బెయిల్ పిటిషన్‌పై వాయిదా పడటం ఇది నాలుగోసారి. కాగా.. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో సుమారు 187 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు బయటకు వచ్చినప్పటి నుంచి పేర్నినాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. గత పది రోజులుగా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతంలో ఉన్నారు. కొద్దిరోజుల క్రితం పేర్నినాని బయటకు వచ్చి హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. బెయిల్‌పై క్లారిటీ వచ్చే వరకు పేర్నినాని సతీమణిని బయటకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు పేర్నినాని భార్యపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఇటీవల పేర్నినాని కుటుంబానికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు సహకరించాల్సిందిగా పేర్నినాని ఇంటికి వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పేర్నినాని ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి గోడకు నోటీసులను అంటించారు. నోటీసులను పేర్నినాని చూడకపోవడంతో మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు చెబుతున్నారు.


## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి డిసెంబర్ 24**

దంతాలపల్లి మండల కేంద్రంలోని కృష్ణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబడుతున్న విందు కార్యక్రమంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలందరికీ చేదోడువాదోడుగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎ సిఎస్ చైర్మన్ సంపేట రాము ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ ఆర్డిఓ తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కుటుంబాన్ని ప్రముకుల పరామర్శ



**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 24:**

నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యాంతో మరణించగా బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తిమ్మాజి పేట మండలం నేరెళ్ల పెల్లి గ్రామం లోని మర్రి జెనర్ధన్ రెడ్డి స్వగృహం లో వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## వైసీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

**అమరావతి, డిసెంబర్ 24:**

రాష్ట్రంలో కరెంటు చార్జీలు పెంపుపై వైఎస్సార్‌సీపీ పోరుబాట పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు పార్టీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. 44 సంవత్సరాల అనుభవాన్ని ప్రజలను మోసం చేయడానికి ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా 27వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. “మేము ఎన్డీఏ పక్షం కాదు, ఇండియా పక్షం కాదు. మేము మొదటి నుంచి న్యూట్రల్‌గానే ఉన్నాం. రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. మేము మొదటి నుంచి చెప్తున్నం జెమిలి ఎన్నికలు వస్తాయని. జేపీసీలో నేను కూడా ఒక సభ్యుడిని. జేపీసీ ప్రతి రాష్ట్రంలోని పర్యటిస్తుంది. ప్రతి రాజకీయ పార్టీని కలుస్తుంది. జేపీసీకి పార్టీ వైఖరిని వైఎస్ జగన్ స్పష్టం చేస్తారు” అని విజయసాయిరెడ్డి వెల్లడించారు.పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు రూపాయి కూడా పెంచమని హామీ ఇచ్చారని.. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేల కోట్లకు పైగా భారాన్ని మోపారన్నారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. వచ్చే నెల నుంచి రూపాయిన్నర వరకు యూనిట్‌పై భారం పడుతుందన్నారు.

## విజయవాడ కోర్టుకు తెలంగాణ,ఏపీ ప్రజాప్రతినిధులు

**అమరావతి, డిసెంబర్ 24:** తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజాప్రతినిధులు మంగళవారం విజయవాడ కోర్టుకు హాజరయ్యారు. 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన 21 మంది నేతలపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం కోర్టుకు నేతలు ఈరోజు హాజరయ్యారు. మొత్తం 21 మందిపై కేసు నమోదు అవగా.. వీరిలో ముగ్గురు మరణించారు. మిగిలిన వారిని తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలంటూ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, దేవినేని ఉమా, నిమ్మకాయల చినరాజప్ప, ఎర్రబెల్లి దయాకర్, అమర్నాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు బాబు రాజేంద్రప్రసాద్, కోళ్ల లలిత కుమారి, పొలం నాగరాజు, చిన్నబాబు రమేష్, గురుమూర్తి కోర్టుకు హాజరయ్యారు. మరోవైపు విజయవాడ కోర్టు ఆవరణలో ఆంధ్ర తెలంగాణ నేతల కలయికతో సందడి నెలకొంది.

# ఓట్ల కోసం అంబేడ్కర్ జపం !



**తొలి సమయం హైదరాబాద్,**

దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేద్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేద్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు.ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేద్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారు. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేద్కర్ పేరు ఉచ్చరించకుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేద్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మోహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబంధు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా..ఓహో అంటూ కాలం గడుపుతున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. నిజంగానే మనం అంబేద్కర్ మహాను భావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేద్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లానుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి. అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేద్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేద్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేద్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం.

# రైతులను ఆదుకోలేని బీమా పథకాలు



**తొలి సమయం హైదరాబాద్,**

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది.

# ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

### - ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం - మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం

**న్యూఢిల్లీ:** వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. ఉచిత రేషన్ అంటున్నారు. కోట్లాది ఇళ్లు కట్టామని అంటున్నారు. ఇన్ని చేసినా ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. రాజకీయంగా తమకు లబ్ది చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. అందుకోసం పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించినట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వాలేదు.. కానీ లింక్ చేయాల్సిందే. దీనికి కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుం టున్నారు. ఇదికూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లడంలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జిఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జిఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. గత ఏప్రిల్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించబోతున్నారు. ఇది కనీసం 6శాతంగా ఉండబోతోంది. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. అయితే తెలివిగా ఎన్నికల ముందు వంద రూపాయలు తగ్గించారు. పెట్రోధరలు మంటపెడుతున్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్‌టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతు న్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్న ట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతున్నారు.

# పౌల్ట్రీ పరిశ్రమలో నష్టాలే ఎక్కువ

**- ధరలు పెరుగుతున్నా నష్టాలే అధికం**
**- పరిశ్రమల యజమానుల ఆవేదన**



**తొలి సమయం విజయవాడ:**

కరోనా దెబ్బతో తొలినాళ్లలో పౌల్ట్రీ పరిశ్రమ విలవిల్లాడుతోంది. చికెన్ అమ్మకాలు తగ్గాయి. పలు ప్రాంతాల్లో అయితే ఏకంగా కోళ్లను బొందపెట్టారు. అమ్ముకోలేక, కోళ్లను సాకలేక రైతులు నానాయాతన పడ్డారు. చికెన్ కిలో ధర 50కి పడిపోయింది. కానీ ఇప్పుడు మళ్లీ ధరలు పెరిగాయి. కిలో 300కుచేరువలోకి వచ్చింది. దీనికితోడు ఎండాకాలం కావడంతో మరింతగా ధరలుపెరిగే అవకాశం ఉంది. అయినా నష్టాలు తప్పడం లేదని పౌల్ట్రీరైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండేళ్లలో కరోనా దెబ్బకు అన్ని రంగాల్లో మాంద్యం నెలకొంది. మార్కెట్లు కుప్పకూలాయి. బంగారం ధరలు అందుకోలేనంతగా పెరుగుతున్నాయి. ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నవారికి ప్రభుత్వం పారిశ్రామిక రాయితీలు ఇస్తూ వస్తోంది. కానీ ధరలతో దెబ్బతింటున్న సామాన్యులకు మాత్రం ఊరట దక్కడం లేదు. రాష్ట్రంలో పౌల్ట్రీరంగం దాదాపు 25 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నది. కోళ్లు, గుడ్లు మంచి ప్రొటీన్ అని, ఎలాంటి అనుమానాలు లేకుండా తినాలని.. వస్తున్నప్రచారం నేపథ్యంలో ఇప్పుడిప్పుడే పౌల్ట్రీ పరిశ్రమ మళ్లీ పుంజుకుంటోంది. కరోనా కారణంగా పౌల్ట్రీ రంగం కుదలేయ్యింది. మనిషి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మాయదారి మహమ్మారి కరోనా.. అన్నిరంగాలను దెబ్బేసింది. దీనికి తోడు వేసవిలో సాధారణంగా వచ్చే వైరసతో కోళ్లు చనిపోతుండడం కూడా పరిశ్రమకు శాపంగా మారింది. బర్డ్ ఫ్లూ వచ్చినపుడు ఎలాంటి పరిస్థితి ఉందో కరోనా కారణంగా పరిస్థితి ఘోరంగా ఉంది. కేవలం అపోహల వల్లే పరిశ్రమ దారుణంగా దెబ్బతింది. బర్డ్‌ఫ్లూ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించాయి. ఇప్పుడు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదుకోకపోతే పౌల్ట్రీ రంగం నామరూపాల్లేకుండా పోతుంది. దీనిపై ఆధారపడ్డ అనేక అనుబంధ పరిశ్రమలూ దెబ్బతింటాయి. దీని నుంచి గట్టెక్కకపోతే ఈ రంగంపై ఆదారపడి జీవిస్తున్న లక్షలాదిమందికి ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది.

# దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

**తొలి సమయం హైదరాబాద్,**

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళు తున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి పూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్ధం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101